ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్

EVENING 6 PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 236 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 + https:www.prajarepublic.com + వెల - 1/-

మంగళవారం 31 ఏప్రిల్ 2025

RNI No: APTEL/2023/87888

Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

టోల్ గేట్లకు గుడ్‌బై ?

జాతీయ రహదారులపై సరికొత్త టెక్నాలజీతో టోల్ ఛార్జీలు

ఏప్రిల్ 1 (రిపబ్లిక్ న్యూస్): టోల్ గేట్లకు గుడ్ బాయ్ చెప్పే తరుణం త్వరలో రానుంది. వాహన యజమానులకు త్వరలో తీపి కబురు అంద నుంది. టోల్ గేట్ల వద్ద వేచి ఉండవలసిన అవసరం ఇక నుండి ఉండదు. టోల్ ఛార్జిలు ఓకే సారీ చెల్లించే అవకాశం కల్పించేందుకు కేంద్రం చర్యలు తీసుకొనుందీ. జాతీయ రహదారి మీద సరి కొత్త టెక్నాలజీ అందుబాటులోకి తీసుకు వస్తున్నారు. దేశంలో జాతీయ రహదారుల రూపురేఖలు మారుతున్నాయి. ప్రయాణం మరింత సులభంగా, వేగంగా సాగేందుకు కేంద్ర ప్రభుత్వం సరికొత్త విధానాలను తీసుకువస్తోంది. దీంతో టోల్ ప్లాజాల వద్ద గంటల తరబడి నిరీక్షణకు స్వస్తి పలికే అవకాశం ఉంది. అటు టోల్ ఛార్జీల భారం తగ్గించేందుకు కూడా ఈ విప్లవాత్మక మార్పులకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతుంది. ఈ విషయాలన్ని స్వయంగా రోడ్డు రవాణా , రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించడంతో వాహనదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

పి.నజీర్ అహమ్మద్ కర్నూలు బ్యూరో

త్వరలో కొత్త విధానం

పొడలో టోల్ గేట్ల వద్ద కొత్త విధానం కేంద్ర ప్రభుత్వం అమలు చేసేందుకు రంగం సిద్ధం చేస్తుంది. ప్రస్తుతం టోల్ గేట్ల వద్ద ఎదురయ్యే ట్రాఫిక్ సమస్యలు, ఛార్జీల మోతతో సతమతమవుతున్న వాహనదారులకు ఈ కొత్త విధానం నిజంగా ఊరటనిచ్చే అంశం. తరచూ జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి టోల్ ఛార్జీల భారం తగ్గించడమే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. టోల్ వసూళ్లలో పారదర్శకత, వేగం పెంచేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నారు.

వార్షిక, జీవితకాల టోల్ ఫీజులు

రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ వినూత్న ఆలోచనతో ముందుకొచ్చింది. సంవత్సరానికి రూ.3,000 లేదా 15 సంవత్సరాలకు ఒకేసారి రూ.30,000 చెల్లించేలా వార్షిక , జీవితకాల టోల్ ఫీజులను ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. దీనివల్ల ప్రభుత్వానికి నిరంతరాయంగా ఆదాయం వస్తుంది. అంతేకాకుండా, టోల్ ప్లాజాల వద్ద వాహనదారులు నిరీక్షించే సమయం ఆదా అవుతుంది. ఈ విధానం అమల్లోకి వస్తే టోల్ గేట్ల వద్ద నెలకొనే ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టవచ్చు.

టోల్ ప్లాజా మధ్య దూరం పై స్పష్టంగా నిబంధనలు

టోల్ ప్లాజా మధ్య దూరం పై స్పష్టంగా నిబంధనలు 2008 నిబంధనల ప్రకారం, ఒకే జాతీయ రహదారిపై రెండు టోల్ ప్లాజాల మధ్య కనీసం 60 కిలోమీటర్ల దూరం ఉండాలి. ఈ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. జాతీయ రహదారులపై టోల్ ప్లాజాలు జాతీయ రహదారుల ఫీజు నియమాలు, 2008 ప్రకారం నడుస్తాయి. 2023-24లో టోల్స్ ద్వారా రూ.64,809.86 కోట్ల ఆదాయం వచ్చింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 35% ఎక్కువ కావడం విశేషం ఒక్కసారిగా పసిడి ధరలు పతనం.. కొనుగోలుదారుల్లో ఆనందం! ఒక్కసారిగా పసిడి ధరలు పతనం.. కొనుగోలుదారుల్లో ఆనందం! కొత్త టెక్నాలజీతో టోల్ వసూలు విధానాన్ని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ విధానం అమల్లోకి వస్తే జాతీయ రహదారులపై ప్రయాణం మరింత సులభంగా, ఆహ్లాదకరంగా మారుతుందనడంలో సందేహం లేదు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ప్రభుత్వం చెబుతుంది.

శాటిలైట్ టోలింగ్, టెక్నాలజీతో టోల్ వసూళ్లు సులభతరం

శాటిలైట్ ఆధారిత టోలింగ్ విధానం గురించి కమిటీలు చర్చిస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా, ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నిషన్ ఏ ఎన్ పి ఆర్, ఫాస్టాగ్ సాంకేతికతలను ఉపయోగించి టోల్ వసూళ్లను మరింత సులభతరం చేయాలని నిపుణుల ప్యానెళ్లు సిఫారసు చేశాయని ఆయన పేర్కొన్నారు. ఈ టెక్నాలజీ అందుబాటులోకి వస్తే టోల్ గేట్ల వద్ద వాహనాలు ఆగకుండానే ఛార్జీలు వసూలు చేసే అవకాశం ఉంటుంది. మౌలిక సదుపాయాల అభివృద్ధికి టోల్ ఛార్జీలు ఎంతో అవసరమని గడ్కరీ స్పష్టం చేశారు. "మంచి రోడ్డు కావాలంటే దానికి డబ్బు చెల్లించాలి అనేది మా విధానం" అని ఆయన కుండబద్దలు కొట్టారు. నాణ్యమైన రోడ్ల నిర్మాణం, నిర్వహణకు టోల్ ఛార్జీల ద్వారా వచ్చే ఆదాయాన్ని వినియోగిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఏపీలో పెరిగిన టోల్ ఇలా.. ప్రతి కి.మీ.

వాహనం	ఇప్పటివరకు	ఇకపై	పెరిగినది
కారు, జీపు	రూ.1.46	రూ.1.51	5 పైసలు
బస్సు/లారీ డబుల్‌యాక్సిల్	రూ.4.96	రూ.5.14	18 పైసలు
బస్సు/లారీ త్రీ యాక్సిల్	రూ.5.41	రూ.5.60	19 పైసలు
4-6 యాక్సిల్ భారీ వాహనాలు	రూ.7.78	రూ.8.06	28 పైసలు
7 యాక్సిల్‌కంటే ఎక్కువ ఉండేవి	రూ.9.47	రూ.9.81	34 పైసలు

నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి: అమిత్ షా

దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు ఆరుకు పరిమితమైనట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ పేర్కొన్నారు.

దిల్లీ: ఛత్తీస్‌గఢ్ అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య తరచూ ఎదురు కాల్పుల ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల జరుగుతున్న వరుస ఘటనల్లో పలువురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతుండగా.. మరికొందరు ప్రభుత్వానికి లొంగిపోతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు పరిమితమైనట్లు పేర్కొన్నారు. దీంతో మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు.

దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. వచ్చే ఏడాది మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా పెకిలించివేస్తామని పునరుద్ఘాటించారు. హోంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. నివేదికల ప్రకారం.. 2015లో ఇవి 35 ఉండగా.. 2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా భద్రతా దళాలు చేపడుతున్న వరుస దాడుల వల్ల ఇవి 6కు చేరాయి. బస్తర్ ప్రాంతంలో సోమవారం భద్రతా సిబ్బంది, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఓ మహిళా మావోయిస్టు మృతి చెందింది. తాజా ఘటనతో కలిపి ఈ ఏడాది ఇప్పటివరకు ఛత్తీస్‌గఢ్లో 135 మంది మావోయిస్టులు భద్రతా సిబ్బంది కాల్పుల్లో చనిపోయారు. ఇందులో 119 మంది ఒక్క బస్తర్ డివిజన్లోనే మరణించినట్లు అధికారులు తెలిపారు. గత శనివారం సుక్మా, బీజాపుర్ లో జరిగిన రెండు ఘటనల్లో 18 మంది మావోయిస్టులు మృతి చెందారు. మరో వైపు సోమవారం 50మంది మావోయిస్టులు తాము లొంగిపోతున్నట్లు ప్రకటించారు.

ప్రజలే ముందు.. ఆ తర్వాతే ఏదైనా: సీఎం చంద్రబాబు

ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులని సీఎం చంద్రబాబు అన్నారు. ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పని చేస్తున్నట్లు చెప్పారు.

చినగంజాం, ఏప్రిల్ 1, (రిపబ్లిక్ న్యూస్): ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పని చేస్తున్నట్లు చెప్పారు. బాపట్ల జిల్లా చినగంజాం మండలం కొత్త గొల్లపాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లు అందించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్ర పునర్నిర్మాణం చేపట్టే బాధ్యత తీసుకుంటానని గతంలో చెప్పానని, ఆ మాట ప్రకారం ముందుకువెళ్తున్నామన్నారు. "పెంచిన పింఛన్లను గత ఏప్రిల్ నుంచే అమలు చేస్తున్నాం. దివ్యాంగులకు రూ.6వేల పింఛన్లు ఇస్తున్నాం. కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం. కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోంది.

పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోంది. ఒకప్పుడు నొక్కిన బటన్లన్నీ నేను ఇచ్చే పింఛన్లతో సమానం. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదు. ఒక నెల తీసుకోకపోతే.. రెండు లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చాం. రెండు నెలలు పింఛన్లు తీసుకోని వారు 93,300 మంది ఉన్నారు. మిగుల్చుకోవాలంటే నెలకు రూ.76 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుంది. పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నాం. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

అమరావతిలో చురుగ్గా పనులు

అధికారంలోకి వచ్చాక చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. రాజధాని అమరావతిని గాడిలో పెట్టాం. అక్కడ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. రాజధాని అభివృద్ధి చెందితే ఆదాయం వస్తుంది. దాని ద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు అవకాశం కలుగుతుంది. మూడు నాలుగేళ్లలో మళ్లీ అమరావతికి పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. రాష్ట్రానికి పోలవరం జీవనాడి. 2027 నాటికి ఆ ప్రాజెక్టును పూర్తిచేసి నదుల అనుసంధానానికి శ్రీకారం చుడతాం. గత పాలకులు విశాఖ స్టీల్ ప్లాంట్ను దివాళా తీయించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.11వేలకోట్లు కేంద్రం ఇచ్చింది. స్టీల్ ప్లాంట్ కూడా గాడిన పడింది. విశాఖకు రైల్వే జోన్ వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతుల చేపట్టాం. మిగిలిన చోట కూడా పూర్తిచేస్తాం. ఈనెలలో మెగా డీఎస్సీ ప్రక్రియ ప్రారంభించి జూన్లోపు ఉద్యోగాలు ఇస్తాం" అని చంద్రబాబు అన్నారు.

అవసరం లేకపోయినా ఎక్కేలు, స్కానింగ్‌లు చేస్తున్నారు:మంత్రి సత్యకుమార్

రోగులను వైద్యులు మానవతా దృష్టితో చూడాలని ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.

విజయవాడ, ఏప్రిల్ 1, (రిపబ్లిక్ న్యూస్): రోగులను వైద్యులు మానవతా దృష్టితో చూడాలని ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీలో ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యులు ప్రమాణస్వీకార కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. నూతన సభ్యులతో ప్రమాణం చేయించారు. కౌన్సిల్ నుంచి ఆరుగురు సభ్యులను నామినేటెడ్ పోస్టుల్లో భర్తీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. "అవసరం లేకపోయినా ఎక్రేలు, స్కానింగ్లు రాస్తున్నారు. సాధారణ ప్రసవం కాకుండా సిజేరియన్ చేస్తున్నారు. టెస్టులు రాస్తేనే వైద్యులు బాగా చేశారన్న అపోహలో ప్రజలు ఉన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాలి.. వైద్యులు చిరునవ్వుతో పలకరించాలి. జాతీయ వైద్య మండలి నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి" అని అన్నారు.

వాట్సప్ ద్వారా ధాన్యం విక్రయించిన 16వేల మంది రైతులు: మంత్రి మనోహర్

రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

అమరావతి, ఏప్రిల్ 1, (రిపబ్లిక్ న్యూస్): రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ధాన్యం సేకరణపై సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నచ్చిన మిల్లుకు తీసుకెళ్లి రైతులు ధాన్యం విక్రయించుకోవచ్చని చెప్పారు. వాట్సప్ ద్వారా కూడా ధాన్యం అమ్ముకునే అవకాశాన్ని కల్పించినట్లు వెల్లడించారు. వాట్సప్ ద్వారా 16వేల మంది రైతులు ధాన్యాన్ని విక్రయించినట్లు తెలిపారు. రైతులకు గన్నీ బ్యాగ్స్ కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు.

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం.. మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్

కంచ గచ్చిబౌలి పరిధిలోని భూముల వ్యవహారం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్సీయూ)లో ఆందోళనలు, తాజా పరిణామాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు.

హైదరాబాద్, ఏప్రిల్ 1, (రిపబ్లిక్ న్యూస్): కంచ గచ్చిబౌలి పరిధిలోని భూముల వ్యవహారం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్సీయూ)లో ఆందోళనలు, తాజా పరిణామాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ప్రస్తుత పరిస్థితులపై అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం చర్చించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కతో సీఎం సమీక్షించారు. ఈ అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొంగులేటి సాయంత్రం మీడియాతో మాట్లాడే అవకాశం ఉంది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబరు 25 లో 400 ఎకరాలపై యాజమాన్య హక్కులు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానివేనని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు.

దీనిపై హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో వేసిన వ్యాజ్యాలపై పోరాడి కాంగ్రెస్ ప్రభుత్వం హక్కులు దక్కించుకుందని పేర్కొన్నారు. ఈ భూమిలో ఒక్క అంగుళం కూడా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందినది లేదని పేర్కొన్నారు. ఈ భూమికి సంబంధించి సృష్టించే ఎటువంటి వివాదమైనా కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందన్నారు. కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హెచ్సీయూ వద్ద మంగళవారం ఉద్రిక్తత నెలకొంది. ఆ భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. హెచ్సీయూని సందర్శించేందుకు బయల్దేరిన భాజపా నేతలను సైతం పోలీసులు అడ్డుకున్నారు. హెచ్సీయూ సందర్శనకు అనుమతి లేదంటూ పోలీసులు వారిని అరెస్టు చేశారు.

హైకోర్టులో వట ఫౌండేషన్ పిల్.. కంచ గచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిల్ దాఖలైంది. జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలంటూ వట ఫౌండేషన్ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. అత్యవసర విచారణకు స్వీకరించాలని ఫౌండేషన్ తరపు న్యాయవాది కోరారు. దీనిపై బుధవారం విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

చరిత్రలో నేటి ప్రత్యేకత

- **1578 :** శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతిని తెలియజేసిన ఆంగ్ల వైద్యుడు విలియం హార్వే జననం (మ.1657). (చిత్రంలో)
- **1889 :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపకుడు డా.కె.బి. హెడ్గేవార్ జననం (మ.1940).
- **1911 :** మానవతావాది, కవి ఏటుకూరి వెంకట నరసయ్య జననం (మ.1949).
- **1914 :** కాశీనాథుని నాగేశ్వరరావు ప్రారంభించిన వారపత్రిక అయిన ఆంధ్రపత్రిక దినపత్రికగా మారింది.
- **1922 :** స్విట్జర్లాండ్ కు చెందిన మనోవిజ్ఞాన శాస్త్రవేత్త. మానసిక విశ్లేషకుడు హెర్మన్ రోషాక్ మరణం (జ.1884).
- **1933 :** భారత క్రికెట్ క్రీడాకారుడు బాపూ నాదకర్ణి జననం.
- **1935 :** భారతీయ రిజర్వు బ్యాంకు స్థాపించబడింది.
- **1936 :** ఒరిస్సా బ్రిటీష్ ఇండియాలో క్రొత్త ప్రావిన్సుగా అవతరించింది.
- **1941 :** భారత దేశపు మాజీ టెస్ట్ క్రికెట్ కెప్టెన్ అజిత్ వాడేకర్ జననం (మ.2018).
- **1963 :** హోం మంత్రిత్వ శాఖ తీర్మానం ద్వారా, కేంద్ర దర్యాప్తు సంస్థగా అవతరించింది.
- **1973 :** ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హయాంలో ప్రాజెక్ట్ టైగర్ ప్రారంభం.


విలియం హార్వే

డా.కె.బి.హెడ్గేవార్

ఏటుకూరి వెంకట నరసయ్య

కాశీనాథుని నాగేశ్వరరావు


హెర్మన్ రోషాక్

బాపూ నాదకర్ణి

భారతీయ రిజర్వు బ్యాంకు

ఒరిస్సా


అజిత్ వాడేకర్

కేంద్ర దర్యాప్తు సంస్థ

టైగర్

రిపబ్లిక్ స్పోర్ట్స్

రోహిత్ శర్మ కాబట్టే ఇంకా

జట్టులో స్థానం ఉంది:మైఖేల్ వాన్

కోల్కతాతో జరిగిన మ్యాచ్లో రోహిత్ శర్మ మరోసారి విఫలమవడంతో అతడిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఐపీఎల్ 2025 సీజన్లో ముంబయి ఎట్టకేలకు బోణీ కొట్టింది. డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్కతా నైట్ రైడర్స్తో జరిగిన మ్యాచ్లో ముంబయి ఇండియన్స్ విజయం సాధించింది. కానీ రోహిత్ శర్మ మాత్రం మరోసారి విఫలమయ్యాడు. కేవలం 13 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ బాటపట్టాడు. పేలవ ఫామ్తో ఇబ్బందిపడుతున్న రోహిత్.. ఈ సీజన్లో పరుసగా మూడు మ్యాచ్లోనూ ఆకట్టుకోలేకపోయాడు. దీంతో అతడిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ రోహిత్ పై కాస్త కఠిన వ్యాఖ్యలు చేశాడు. "రోహిత్ శర్మ ప్రస్తుతం ముంబయి ఇండియన్స్ కెప్టెన్ కాదు. కేవలం బ్యాటర్ మాత్రమే ఉన్నాడు. ఒక్కసారి అతడి గణాంకాలు చూడండి. ఇవే పరుగులు వేరే ఆటగాడు చేసి ఉంటే.. ఈ పాటికే జట్టులో స్థానం కోల్పోవాల్సి వచ్చేది. అతడు రోహిత్ శర్మ కాబట్టే ఇంకా టీంలో కొనసాగుతున్నాడు. ఇలాంటి అద్భుతమైన ఆటగాడి నుంచి ఈ ప్రదర్శన సరికాదు. అతడు కచ్చితంగా పరుగులు చేయాల్సిన అవసరం ఉంది. అలా అని అతడిని టీమ్ నుంచి తప్పించమని చెప్పడం నా ఉద్దేశం కాదు. రోహిత్ శర్మ తిరిగి తన ఫామ్ అందుకోవాలి. ముంబయి తరపున కచ్చితంగా పెద్ద స్కోర్స్ చేయాల్సిన అవసరం ఉంది" అని మైఖేల్ వాన్ తన అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఈ సీజన్ లో ఇప్పటి వరకు ముంబయి ఆడిన మూడు మ్యాచుల్లో రోహిత్ శర్మ 0, 8, 13 పరుగులు చేశాడు. మొత్తం 21 రన్స్ మాత్రమే చేయగలిగాడు. చివరి అయిదు ఐపీఎల్ సీజన్లలోనూ రోహిత్ కేవలం ఒకసారి మాత్రమే 400 పరుగుల మార్కును అందుకున్నాడు.

కంటెంట్ బాగుంది కాబట్టే హిట్ అయింది..

'మ్యాడ్ స్క్వేర్'

'మ్యాడ్ స్క్వేర్ కంటెంట్ ఉంది కాబట్టే, హిట్ అయిందని నిర్మాత నాగవంశీ అన్నారు. పెంచిన టికెట్ ధరలను సాధారణ స్థాయికి తీసుకువచ్చామని తెలుపుతూ తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రివ్యూలు మీద ఆయన అభిప్రాయం చెప్పారు. సినిమా హిట్ టాక్ తెచ్చుకున్నప్పుడు దాన్ని ఎందుకు ప్రోత్సహించరని ప్రశ్నించారు. "కంటెంట్ లేకపోయినా హిట్ కావడానికి ఇదేం 'బాహుబలి2', 'పుష్ప2', 'కేజీఎఫ్2' కాదు. ఇందులో కంటెంట్ ఉంది కాబట్టే హిట్ అయింది. నేను ఇంటర్వ్యూలు ఇస్తేనే యూట్యూబ్ వాళ్లకు కంటెంట్ దొరుకుతుంది" అంటూ మండిపడ్డారు..

ధనుష్ సినిమా సరైజ్..

ఆ ఓటీటీలోనూ తెలుగు వెర్షన్

'జాబిలమ్మ నీకు అంత కోపమా' తెలుగు వెర్షన్ ఓటీటీ స్ట్రీమింగ్కు అందుబాటులోకి వచ్చింది.

ధనుష్ దర్శకత్వంలో తెరకెక్కిన మూడో సినిమా 'నిలవుకు ఎన్ మెల్ ఎన్నాడి కోబం'. రొమాంటిక్ కామెడీగా ఫిబ్రవరిలో బాక్సాఫీసు ముందుకొచ్చింది. తెలుగులో 'జాబిలమ్మ నీకు అంత కోపమా' పేరుతో విడుదలై అలరించింది. ఈ సినిమా డిజిటల్ హక్కులను 'అమెజాన్ ప్రైమ్ వీడియో' సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 21న ఓటీటీలో తమిళ వెర్షన్ అందుబాటులోకి వచ్చింది. తాజాగా దీని తెలుగు వెర్షన్ కూడా సడెన్గా అమెజాన్లో ప్రత్యక్షమైంది. ఇక ఈ చిత్రం తెలుగు వెర్షన్ సింప్లీ సౌత్ ఓటీటీలో కూడా అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. ఇదీ కథ: ప్రభు (పవిశ్) ఓ చెఫ్. నీల (అనిఖా)ను ప్రేమించి, ఊహించని రీతిలో ఆమెకు దూరమవుతాడు. ఆ బ్రేకప్ బాధ నుంచి తేరుకునేలోపే ప్రభు తల్లిదండ్రులు అతడికి ప్రీతి (ప్రియా ప్రకాశ్)తో పెళ్లి చూపులు నిర్ణయిస్తారు. అయితే, ప్రీతి-ప్రభు స్కూల్ ఫ్రెండ్స్ కావడంతో పెళ్లి విషయంలో వెంటనే నిర్ణయం తీసుకోలేకపోతారు. కొన్ని రోజులు ప్రయాణం చేసిన తర్వాత వివాహం చేసుకోవాలనుకుంటారు. అదే సమయంలో ప్రభుకు అతడి మాజీ ప్రేయసి నీల పెళ్లి ఆహ్వానం అందుతుంది. దీంతో మళ్లీ బాధపడతాడు. ప్రభు పరిస్థితిని అర్థం చేసుకున్న ప్రీతి ఆ ప్రేమకథ అంతా తెలుసుకుని ఓ నిర్ణయం తీసుకుంటుంది. మరి, ఆ నిర్ణయం ఏంటి? ప్రభు- నీల మళ్లీ కలిశారా? ప్రీతినే చేసుకున్నాడా? తదితర అంశాలతో ఈ సినిమా రూపొందింది.

రిపబ్లిక్ సినిమా CINEMA

కత్తెర తీసుకుని ఆమె నేరుగా మా ఇంట్లోకి వచ్చేసింది: మలైకా అరోరా

ఓ మహిళా అభిమాని వల్ల తనకు ఎదురైన అనుభవాన్ని తాజాగా పంచుకున్నారు నటి మలైకా అరోరా.



తమకు ఇష్టమైన నటులను చూసేందుకు అభిమానులు ప్రదర్శించే అత్యుత్సాహం కొన్ని సార్లు ఆశ్చర్యానికి గురిచేస్తోంది. వారి ప్రవర్తనతో నటీనటులు కూడా ఇబ్బందులు పడుతుంటారు. తన జీవితంలోనూ ఓసారి ఇలాంటి అనుభవమే ఎదురైందని చెప్పారు నటి నటి మలైకా అరోరా. ఓ అభిమాని చర్యతో తాను భయాందోళనకు గురయ్యానని పేర్కొన్నారు. "నేను మేడపైన రెడీ అవుతున్న సమయంలో లివింగ్ రూమ్లో ఎవరో ఉన్నట్లు అనిపించింది. చూస్తే ఒక అభిమాని కూర్చొని ఉంది. ఆమె ఎవరో తెలియదు. అనుమతి లేకుండా ఇంట్లోకి ఎలా ప్రవేశించిందో తెలియదు. తన చేతిలో ఉన్న బ్యాగ్లో కత్తెర ఉంది. అది చూసి తొలుత భయపడ్డాను. ఆ తర్వాత కాస్త కుదురుకుని.. ప్రశాంతంగా ఆమెతో మాట్లాడాను. నేనంటే ఇష్టమని ఆమె చెప్పింది. ఇలాంటి ఫ్యాన్స్ కూడా ఉంటారా అని భయపడ్డాను" అని చెప్పారు.

రియాలిటీ షోలు స్క్రిప్ట్ల కాదు..

ఇక, ఇదే ఇంటర్వ్యూలో మలైకా అరోరా రియాలిటీ షోల గురించి మాట్లాడారు. ఆ కార్యక్రమాలు మొత్తం స్క్రిప్ట్ ప్రకారం జరుగుతాయంటూ వస్తోన్న వార్తలపై స్పందించారు. కంటెస్టెంట్లు ప్రదర్శించే డ్యాన్స్ ఆధారంగానే జడ్జిమెంట్ ఇస్తామని పేర్కొన్నారు. "బయట నుంచి చూసే వారికి ఆ కార్యక్రమం మొత్తం స్క్రిప్ట్ అనిపించడంలో తప్పులేదు.. ఎందుకంటే కొన్నిసార్లు డ్రామా ఆ స్థాయిలోనే ఉంటుంది. అక్కడ జరిగేవి ఒక్కోసారి న్యాయనిర్ణేతలకు చికాకు తెప్పిస్తాయి కూడా..! కానీ, ఆ పోటీలన్నీ న్యాయంగానే జరుగుతాయి" అని వెల్లడించారు

ఇంటి చిట్కాలు

ఎండాకాలంలో ఏదో ఒకటి కడుపులో పడితేనే కాస్తా ఊరటగా ఉంటుంది. ఈ టైమ్లో ఎక్కువగా తినడానికి కాకుండా తాగడానికి ఇంట్రెస్ట్ చూపిస్తాం. అలాంటి ఓ డ్రింక్ గురించి తెలుసుకోండి.

అంబలి.. పూర్వ కాలంలో అమ్మమ్మలు, తాతమ్మల బ్రేక్ఫాస్ట్ అని చెప్పాచ్చు. దీనిని తీసుకోవడం వల్ల కడుపులో చల్లగా ఉండడమే కాకుండా రీహైడ్రేషన్గా కూడా ఉంటుంది. దీనిని హెల్దీగా చేసుకోవాలంటే రాగులతో చేసుకోండి. దీనినే రాగి అంబలి, జావ అంటారు.పేరు ఏదైనా దీని వల్ల మన బాడీకి అందే పోషకాలు అన్నీ ఇన్నీ కావు. రాగులు మన ఇళ్లలో వాడే ముఖ్యమైన పంట అని చెప్పాచ్చు. వీటితో మాల్ట్ చేసుకుని చిన్నపిల్లల దగ్గర్నుంచి పెద్దల వరకూ ఎవరైనా తీసుకోవచ్చు. దీనిని రాగిమాల్ట్, రాగిజావ, అంబలి ఎలా అయినా పిలవొచ్చు. దీనిని తాగడం వల్ల కలిగే లాభాలేంటో తెలుసుకోండి.

బాడీని చల్లగా చేసి షుగర్ లెవల్స్ని కంట్రోల్ చేసే రాగి

జావ, తాగితే ఏయే సమస్యలు దూరమవుతాయంటే



ప్రోటీన్

మన బాడీకి ప్రోటీన్ ఎంత ముఖ్యమో అందరికీ తెలిసిందే. రాగుల్లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఇది మన బాడీలో పోషకాహార లోపాన్ని తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. మంచి ప్రోటీన్ కోసం చూసే వెజిటేరియన్స్కి రాగులు బెస్ట్. దీనిని తీసుకోవడం వల్ల శరీర కణాలు హెల్దీగా మారతాయి. బాడీలో ఆక్సిజన్ సరిగా సప్లై అవుతుంది.

జీర్ణక్రియ

ఓ కప్పు రాగి మాల్ట్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఈ రాగుల్ని తీసుకోవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండినట్లుగా ఉంటుంది. సంతృప్తిగా ఉంటారు. ఆకలి తగ్గుతుంది. ఇందులోని కరగని ఫైబర్ జీర్ణక్రియకి హెల్ప్ చేసి మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల మీరు తీసుకున్న ఆహారాన్ని సరిగ్గా జీర్ణమయ్యేలా చేస్తుంది.

డిప్రెషన్, నిద్రలేమి దూరం

రాగి మాల్ట్లో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎన్నో సమస్యలు, అకాల వృద్ధాప్యం, ఆక్సీకరణ నష్టాన్ని తగ్గించడంలో కీ రోల్ పోషిస్తుంది. రాగిమాల్ట్ని రెగ్యులర్గా తీసుకుంటే ఆందోళన, నిరాశ, నిద్రలేమి వంటి సమస్యలు దూరమవుతాయి. ఇవి ట్రిప్టోఫాన్ వంటి యాంటీ ఆక్సిడెంట్స్, అమైనో యాసిడ్స్ శరీరానికి చాలా మంచివి.

బ్లడ్ షుగర్ తగ్గేందుకు

రాగిమాల్ట్ని రెగ్యులర్గా తీసుకుంటే షుగర్ ప్రమాదం తగ్గుతుంది. రాగిజావలో ఎక్కువగా పాలిఫెనాల్, డైటరీ ఫైబర్ కంటెంట్స్ ఉన్నాయి. ఇతర ధాన్యాలతో పోల్చిస్తే లో గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఇది షుగర్ ఉన్నవారికి చాలా మంచిది. అంబలిలోని మెగ్నీషియం ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగ్గా చేస్తుంది. ఇన్సులిన్ నిరోధకతని తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను బ్యాలెన్స్ చేయడంలో హెల్ప్ చేస్తుంది. దీని వల్ల షుగర్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

ఎదిగేపిల్లలకి

రాగిమాల్ట్ అనే పోషకాలతో నిండి ఉంటుంది. ఇందులో అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిని ఎదిగే పిల్లలకి పెడతారు. దీంతో బరువు పెరుగుతారు. అయితే, పిల్లలకి ఇచ్చే ముందు ఏ వయసు నుండి ఇస్తే మంచిదో డాక్టర్ని సంప్రదించి తీసుకోండి. పిల్లల ఇమ్యూనిటీ పెరగడానికి ఈ రాగి జావ చాలా మంచిది.

మెరిసే చర్మం, జుట్టుకోసం



రాగి మాల్ట్లో విటమిన్ ఈ ఉంటుంది. ఇది చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది. చర్మ గాయాలకు సహజ నివారణగా పనిచేస్తుంది. ఇందులోని విటమిన్స్, ఖనిజాలు జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల రక్తప్రసరణ మెరుగ్గా మారి జుట్టు పొడుగ్గా పెరుగుతుంది. జుట్టు ఆరోగ్యంగా, మెరిసేలా చేస్తుంది.

ఎలా ప్రిపేర్ చేయాలి

రాగి జావ, అంబలిని చాలా రకాలుగా ప్రిపేర్ చేస్తారు. దీనికోసం ముందుగా ఓ కప్పు పిండిలో నీరు పోసుకుని ఉండలు లేకుండా కలుపుకోవాలి. దీనిని రాత్రి నానబెట్టుకుని ఉదయం చేస్తే చాలా మంచిది. అప్పటికప్పుడు చేసేదానికంటే రాత్రి నానబెట్టి ఉదయం చేస్తే ఎక్కువ లాభాలు ఉంటాయి. అప్పటికప్పుడు చేసుకోవాలనుకునేవారు కనీసం 15 నుంచి 30 నిమిషాలైనా నానబెట్టుకోవాలి. ఇప్పుడు కప్పునర నీరు పోసి కొద్దిగా ఉప్పు వేయండి. రాళ్ల ఉప్పు అయితే టేస్ట్ బాగుంటుంది. దీనిని మరగనివ్వండి. తర్వాత రాగి పిండి మిశ్రమాన్ని అందులో పోస్తూ ఉడనివ్వండి. సిమ్లో పెట్టి ఉడకనివ్వండి. మధ్యమధ్యలో కలపండి. దీంతో అడుగంటకుండా ఉంటుంది. 5 నుంచి 10 నిమిషాల తర్వాత ఉల్లిపాయ ముక్కలు, పెరుగు వేసి కలిపి తాగేయడమే.